# మన పి.వి. జయంతి నేడు

తొలి తెలుగు ప్రధాని. బహు భాషా కోవిదుడు. మంచి రాజనీతిజ్ఞుడు.
ఇవన్నీ అభిమానంతో తెలుగువారు తమ ప్రియ నాయకుడు పాములపర్తి వేంకట నరసింహారావును పిలుచుకునే పేర్లు.
ఇవన్నీ నిజమే!




నాన్చివేత ధోరణికి నిజమైన ఆనవాలు అంటూ విమర్శకులు ఆయనపై అప్పుడప్పుడు చురకలు వేసేవారు.
ఇది నిజం కాదు. ఆయన ఏదైనా పనిని కొద్దిగా ఆపారంటే దాన్నిపూర్తిగా నిలుపు చేసినట్టు కాదు. దానిపై ఆలోచిస్తున్నట్టు!
రాజనీతిజ్ఞతకు నిజమైన రూపంగా కనిపించే పి.వి. విధేయతకు మారుపేరు. ఆ విధేయత ఆయనకు పదవులు కట్టబెట్టింది. 1921వ సంవత్సరంలో కరీంనగర్ జిల్లా వంగరలో జన్మించిన కళాశాలలో చదువుతున్న కాలంలోనే పి.వి స్వాతంత్య్ర సమరయోధుడిగా గుర్తింపు పొందారు. దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిన తర్వాత రాజకీయాలకు పూర్తికాలం  కేటాయించి 1962నాటికి రాష్ట్ర కేబినెట్‌లో మంత్రి పదవి సాధించారు. తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్ర విదేశాంగ మంత్రిగా, చివరికి ప్రధాని పీఠమెక్కారు.

ప్రధానిగా ఆయన పదవి చేపట్టే కాలం నాటికి ఆయన ముందు ఎన్నో సవాళ్ళున్నాయి. దేశ ఆర్థిక స్థితిని చక్కదిద్దడం, విదేశాంగ విధానంలో కీలక మార్పులు చేపట్టడం, ఉగ్రవాద నిర్మూలన ఇలాంటివెన్నో ఉన్నాయి. వాటిని తన పాలనలోనే చాలా వరకూ పరిష్కరించగలిగారు. దేశంలో ఈనాడు అమలవుతున్న ఆర్థిక సంస్కరణలకు మూలం పి.వి. నరసింహారావు. ఆయన  హయాంలో నేటి ప్రధాని మన్మోహన్ ఆర్థిక శాఖ మంత్రిగా వ్యవహరించారు. దేశానికి ఆర్థికంగా కొత్త కోణం చూపించి ప్రగతి నిర్దేశకులయ్యారు.

విదేశాంగ శాఖా మంత్రిగా పనిచేసిన అనుభవం ప్రధానిగా నరసింహారావుకు చాలా ఉపయోగపడింది. రష్యా, చైనా దేశాలతో నూతన  సంబంధ బాంధవ్యాలను ఏర్పరిచారయన.  ఇక రచయితగా  పివి నరసింహారావు పేరును గుర్తు చేసుకుంటే సంచలనం సృష్టించిన అయన  రచన- ఆనంద్ జ్ఞప్తికివస్తుంది. ఇది ఆయన జీవిత చరిత్ర ఆధారంగా చేసుకుని రచించారని చెబుతారు. విశ్వనాథ సత్యనారాయణ రచించిన వేయి పడగలుకు హిందీ అనువాదం 'సహస్రఫణ్' పేరుతో  చేశారు. ఇవన్నీఆయన    రచన శైలికి నిదర్శనాలైతే, 'మంగయ్య అదృష్టం' అనే నవల ఆయనలో దాగున్న హాస్యస్ఫూర్తికి  నిలువుటద్దం వంటిది

ఈ బహుముఖ ప్రజ్ఞాశాలి తెలుగువాడు కావడం మనకు గర్వకారణం